సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

సదాశివపేట, డిసెంబర్ 7: సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 మందికి మంజూరైన రూ. 7,17,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం, కౌన్సిలర్లు మోబిన్, ఇంద్రమోహన్‌గౌడ్, సాతాని శ్రీశైలం, కోడూరి అంజన్న, మాజీ సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, సత్యం, సలావుద్దీన్, రాములు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 7: ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే మహా భాగ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి భవానీచంద్ర పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వైర్మన్ భవాని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జడ్జి స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో 145 మంది పాల్గొనగా, రెండవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ కృష్ణార్జున్, నాలుగో అదనపు జిల్లా జడ్జి లావణ్యాబాల్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణా చౌహాన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ జడ్జిలు అనిత, ధనలక్ష్మి, తేజశ్రీ, డీఎంహెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవి, ఆర్ఎంవో రవి, వైద్యాధికారి డాక్టర్ శశాంక్ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

దేశంలోనే తెలంగాణ గురుకులాలు భేష్

సీఐ రమేశ్‌ను సన్మానిస్తున్న గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 7: దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గిరిజన గురుకుల లా కళాశాలలో ఫ్రెష్ర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంగ్లంపై పట్టు సాధించేందుకు పాటించాల్సిన మెలకువలను విద్యార్థులకు వివరించారు. పట్టణ సీఐ రమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ నిరీక్షణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో ఫ్యాన్లు ఏర్పాటు

అంబేద్కర్ భవన్‌లో ఫ్యాన్‌లను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, డిసెంబర్ 7: ఆర్సీపురం డివిజన్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఫ్యాన్లు లేకపోవడంతో బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ నాయకుడు ఆదర్శ్‌రెడ్డి సొంత డబ్బులతో ఫ్యాన్లు ఏర్పాటు చేయించారు. శనివారం అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులతో కలిసి 25 ఫ్యాన్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాన్లు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు నర్సింహ, క్రాంతి, నర్సింగ్‌రావు, కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్గి మల్లన్నకు భక్తుల ప్రత్యేక పూజలు

జహీరాబాద్, డిసెంబర్ 7: న్యాల్‌కల్ మండలంలోని మల్గి మల్లన్నస్వామి బోనాల ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శనివారం స్వామివారికి అభిషేకం, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం భజన మండలి భక్తుల భజనలు అలరించాయి.

పూజలు చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు మారుతీయాదవ్ దంపతులు

త్రివిధ దళాల సేవలు వెలకట్టలేం

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 7: దేశ రక్షణకు తమ జీవితాలను సైతం లెక్క చేయకుండా కుటుంబాలకు దూరంగా ఉండి అనుక్షణం పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని శనివారం కలెక్టరేట్‌లో ప్రారంభించారు. తనవంతుగా విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబాలను ఫణంగా దేశ రక్షణకు కృషి చేస్తున్న సైనికులు, మాజీ సైనికులు, మాజీ సైనిక వితంతువులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రతలో భాగంగా వారు చేస్తున్న సేవలు వెలకట్టలేమన్నారు. జిల్లా ప్రజల నుంచి సేకరించిన విరాళాలను ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు అందజేస్తామన్నారు. దేశ రక్షణకు చేసిన త్యాగాలను మించిన త్యాగం మరొకటి లేదన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు విరాళాలు సేకరించారు. ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్యశ్రీ, కార్యాలయ సిబ్బంది శివకుమార్, సయ్యద్ సయమ్, నాగేశ్వర్ రావు, మాజీ సైనిక ఉద్యోగులు కూన వేణు, లక్ష్మీనారాయణ, దశరథ పాల్గొనారు.

విరాళం అందజేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఓటరు ముసాయిదా జాబితా ప్రదర్శన

జహీరాబాద్, డిసెంబర్ 7: నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఎన్నికల కమిషన్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం నియోజకవర్గంలోని జహీరాబాద్, కోహీర్, న్యాల్‌కల్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల పరిధిలోని ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని నోటీస్‌బోర్డులపై పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాలను సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారు. ఓటరు జాబితాలపై అభ్యంతరాలుంటే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

రాయికోడ్ మండలంలో..

రాయికోడ్, డిసెంబర్ 7: మండల పరిధిలో 33,538 మంది ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ తెలిపారు. శనివారం రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయం నోటీస్ బోర్డుపై చివరి ఓటర్ లిస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో 32 పంచాయతీల్లో 16,904 మంది పురుషులు, 16,633 మంది స్త్రీలు, ఇతరులు ఒకరు ఉన్నట్లు వివరించారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో ప్రతి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి వద్ద ఓటర్ లిస్ట్ ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిబ్బంది రామకృష్ణ, శ్యామ్, రియాజ్ ఉన్నారు.

రాయికోడ్: ఓటర్ లిస్ట్ ప్రదర్శిస్తున్న ఎంపీడీవో ఎంఎం షరీఫ్

కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

కంగ్టి, డిసెంబర్ 7: కురుమలను ఎస్ఎస్టీ విధానంలో రిజర్వేషన్లు కల్పించాలని, లేదా ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ శనివారం కంగ్టి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కురుమలు వారి కులదైవమైన బీదర్ జిల్లా మైలార్ మల్లన్న ఆలయానికి పాదయాత్రగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలు సంచార జాతుల వలే సంవత్సరంలో ఆరు నెలలు గొర్రెలు మేపుకుంటూ వలస వెళ్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం కురుమలు బీసీలో ఉండడంతో రాజకీయంగా, విద్య, ఉద్యోగపరంగా నష్టపోతున్నారని వాపోయారు. పాదయాత్రకు పలు సంఘాల బాధ్యులు సంఘీభావం తెలిపారు.

కంగ్టి నుంచి మైలార్ మల్లన్న ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్న కురుమలు

బొంతపల్లిలో మెగా హెల్త్ క్యాంపు



న్యూలాండ్ ల్యాబ్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో వైద్యులు

గుమ్మడిదల, డిసెంబర్ 7: మండలంలోని బొంతపల్లిలో న్యూలాండ్ పరిశ్రమ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించారు. శనివారం పంచాయతీ ప్రాంగణంలో న్యూలాండ్ ల్యాబ్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నేత్ర, ఎముకలు, గర్భకోశ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ఎంపీడీవో ఉమాదేవి ప్రారంభించగా పరిశ్రమ హెచ్ఆర్ రవికుమార్, అశోక్, శ్రీధర్‌నాయుడు, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్‌గౌడ్, సంజీవరెడ్డి, వినోద్, లక్ష్మీనారాయణ, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కంగ్టి, డిసెంబర్ 7: మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కంగ్టి ఎంపీడీవో సత్తయ్య అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించి వారికి అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రహీముద్దీన్, ఎంపీవో సుభాశ్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

రాయికోడ్‌లో భారీ వర్షం

రాయికోడ్, డిసెంబర్ 7: రాయికోడ్‌తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురవడంతో రైతులు వేసిన పత్తి పంట దెబ్బతింటున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 7: క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకునేందుకు కలెక్టర్, అధికారులు గ్రామాల్లో పర్యటించాలని లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీరామ్ తరణికంటి సూచించారు. ఉద్యోగులను సమన్వయం చేసుకొని పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాలో ఉన్న ఐఏఎస్ అధికారుల శిక్షణను పరిశీలించే క్రమంలో శనివారం జిల్లాకు చేరుకున్న ఐఏఎస్ అధికారికి కలెక్టర్ వల్లూరు క్రాంతి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిక్షణ కోసం జిల్లాలో ఉన్న ట్రైనీ ఐఏఎస్ మనోజ్ శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై మనోజ్ మాట్లాడారు. జిల్లాలోని మున్సిపాలిటీలపై ఆరా తీశారు. జిల్లాలో పారిశుధ్యం, పార్కింగ్, పబ్లిసిటీ, పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద చెత్త వేసే స్థలాలు తగ్గించేందుకు తీసుకున్న చర్యలు, మురికి కాల్వ నీరు చెరువుల్లో చేరకుండా తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. కలెక్టర్ క్రాంతి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో మాట్లాడుతున్న లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీరామ్ తరణికంటి

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

జహీరాబాద్, డిసెంబర్ 7: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని హుగ్గెల్లికి చెందిన లక్ష్మమ్మ, శాంతినగర్‌కు చెందిన సిరాజుద్దీన్, మాజీద్‌లకు మంజూరైన రూ.1.26 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ఆనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కోలుకుని దవాఖాన నుంచి ఇంటికి వచ్చిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత తులాసీదాస్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట బీఆర్ఎస్ జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల అధ్యక్షులు వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, పీఎసీఎస్ వైర్మన్ మచ్చేందర్, నాయకులు నామ రవికిరణ్, నీల వెంకటేశం, యాకూబ్, అబ్దుల్లా, రాథోడ్ బీంరావు, నరేశ్‌రెడ్డి, దత్తురెడ్డి, ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే

జహీరాబాద్, డిసెంబర్ 7: జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ శివారులోని అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, రవీందర్, నర్సింహాగౌడ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

జహీరాబాద్, డిసెంబర్ 7: చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో మండల లీగల్ సేల్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ప్రతి విద్యార్థికీ చదువుతోపాటు అన్ని చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జువైనైల్ జస్టీజ్ చట్టం, ఫోక్సోచట్టం, సమాచార హక్కు చట్టం, బాల్య వివాహాలు, బాలకార్మిక నిర్మూలన చట్టం, మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, న్యాయవాదులు రాఘవేందర్, రుద్రయ్యస్వామి, పాఠశాల కరెస్పాండెంట్ వెంకటయ్య, ప్రిన్సిపాల్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలివెళ్లిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

బొల్లారం, డిసెంబర్ 7: సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిన్నారం మండల ఉద్యోగులు జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నాకు తరలివెళ్లారు. ధర్నాకు వెళ్లిన వారిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, సీఆర్పీలు మురళి, వేణు, రజిత, మెసెంజర్ కృష్ణ, తదితరులు ఉన్నారు.

సర్వే నేటితో ఆఖరు

అమీన్‌పూర్, డిసెంబర్ 7: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదుకు అమీన్‌పూర్ పురపాలక ప్రజలకు చివరి అవకాశం ఆదివారంతో ముగుస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి పేర్కొన్నారు. అమీన్‌పూర్ పాత పురపాలక వార్డులతోపాటు విలీన గ్రామాలైన ఐలాపూర్, ఐలాపూర్ తండా, కిష్టారెడ్డి పేట్, పటేల్‌గూడ, సుల్తాన్‌పూర్, దాయర గ్రామాల్లోని ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి సర్వే వివరాలు తెలుపాలని అన్నారు. అందుబాటులో లేని ప్రజలు 99636 40541కు సమాచారం ఇచ్చి నమోదు చేసుకోవాలని కోరారు.

పార్కుల అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం, డిసెంబర్ 7: పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. డివిజన్‌లోని శ్రీసాయినగర్‌కాలనీలోని థీమ్ పార్కులో చిన్నారులు ఆడుకోవడానికి రూ.15లక్షలతో ఏర్పాటు చేయించిన ఆట వస్తువులను ఆమె ప్రారంభించారు. ప్రతికాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రకాశ్, వీరి శెట్టి, సత్యనారాయణ, అంజయ్య, చంద్రమౌళి, సంగప్ప పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

కొండాపూర్, డిసెంబర్ 7: సీఎం కప్ క్రీడా పోటీలను కొండాపూర్ మండలంలోని తొగర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డీఎల్‌పీవో, పాఠశాల హెచ్ఎం కిష్టయ్య, పీడీ జయంతి, డీవైఎస్‌వో ఖాసీమ్‌బేగ్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నారాయణఖేడ్, డిసెంబర్ 7: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.20 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురికి కాల్వల పనులకు శనివారం జహీరాబాద్ ఎంపీ సురేశ్‌శెట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డునూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మెన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ సురేశ్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

అంగవైకల్యం మనస్సుకి కాదు

భెల్‌లో ర్యాలీని నిర్వహిస్తున్న దివ్యాంగులు, తదితరులు

రామచంద్రాపురం, డిసెంబర్ 7: అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకి కాదని భెల్ లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్షురాలు శాంతి రాజా అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భెల్‌లోని అభిలాష స్పెషల్ కేర్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్, లేడీస్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో కలిసి స్కూల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. భెల్ పురవీధుల గుండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా శాంతిరాజా మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు భెల్ యాజమాన్యం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అభిలాష స్పెషల్ కేర్ స్కూల్ విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. భెల్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ

కొండాపూర్, డిసెంబర్ 7: మండల పరిధిలోని శివన్నగూడెంలో శనివారం అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. శివన్నగూడెంతోపాటు చుట్టుపక్కట గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు పూజలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్ప పాటలతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ సర్పంచ్‌లు నర్సింహులు, చంద్రయ్య, మాజీ ఉపర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అర్చనా అంజిరెడ్డి, అరవింద్‌రెడ్డి, సత్యనారాయణ, విఠల్, రమేశ్, శ్రీధర్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

కొండాపూర్: పడి పూజలో నాయకులు

బొల్లారంలో..

బొల్లారం, డిసెంబర్ 7: జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామంలో అయ్యప్ప ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప శరణు ఘోషతో వీధులన్నీ మార్మోగాయి. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

బొల్లారం డిసెంబర్ 7: ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తాగునీటి సమస్యలను ఎంపీ రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శనివారం హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం, ఇతర ఉన్నాతాధికారులతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను ఈనెల 20లోపు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు కనీస అవసరాలు తీర్చాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు.

జలమండలి అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

పేదలకు సేవ చేయాలి

కోహీర్, డిసెంబర్ 7: పేదలకు చేతనైనంత సేవ చేయాలని ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరిమహారాజ్ అన్నారు. శనివారం మండలంలోని కవేలి సంగమేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రవచాలు బోధించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరిమహారాజ్

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయు నదేమనగా నా క్లయింటు **కుంచల శ్రీ హరి** తండ్రి స్వర్గీయ కుంచల రాజయ్య, వయస్సు సుమారు 72 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం.11-149, శాంతినగర్, పటాన్‌చెరు టౌన్ మరియు మండలం, సంగారెడ్డి జిల్లా (సెల్ నెం.7675031187) వారు రిజిస్టర్ కన్వేయన్స్ డీడ్ డాక్యుమెంట్ నెం.2596 ఆఫ్ 1990 మరియు రిలీజ్ డీడ్ 2600 ఆఫ్ 1990, తేది: 10.07.1990 ద్వారా శాంతినగర్, పటాన్‌చెరు టౌన్ మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్ద గల, 323.3 చ.గజాలు లేదా 270.28 చ.మీటర్లు విస్తీర్ణంలో గ్రౌండ్ ప్లస్ రెండు (2) పై అంతస్తులు పూర్తిగా నిర్మింబడ